అంబేద్కర్‌కు ఘన నివాళి

- ఘనంగా బాబా సాహేబ్ జయంతి
- ఊరూరా విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద కలెక్టర్ రవినాయక్

జడ్చర్ల : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్/పాలమూరు, ఏప్రిల్ 14 : దేశం కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ బాబాసాహెబ్ కలలుగన్న నవభారత నిర్మాణం కోసం పాటుపడతామని, నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకెళ్తామన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి సందర్భంగా టీఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్, మాల మహానాడు నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కళాశాలలో ఆదివారం బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ యాదయ్య, నాయకులు శ్రీనివాస్, జయ న్న, రాందాస్, రఘుపతి, రాజయ్య, రమేశ్, పరమేశ్వర్, నర్సింహయ్య, చెన్నకేశవులు, పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేద్కర్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 14 : బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆదర్శనీయుడు అంబేద్కర్ అని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి కలెక్టర్ రవినాయక్ హాజరై విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పాండు, పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతిని వేడుకలను అడ్డాకుల, మూసాపేట మండలాల వ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్డాకుల, మూసాపేట మండలాల్లోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, ఏప్రిల్ 14 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలతోపాటు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

గండీడ్‌లో..

గండీడ్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని వెన్నాచేడ్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గుర్రాల చెన్నయ్య అన్నారు. అంబేద్కర్ జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో జరుపుకున్నారు. చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, గోపాల్, జితేందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. చౌదర్‌పల్లి మంగంపేట్, గాధిర్యాల్ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మిడ్జిల్ మండలంలో..

మిడ్జిల్, ఏప్రిల్ 14 : మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు యువజన సంఘాలు, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ, తాసీల్దార్ రాజునాయక్ పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, ఏప్రిల్ 14 : సమాజంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు.

ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, ఏప్రిల్ 14 : మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్ అర్బన్/టౌన్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ అన్నివర్గాలకు స్ఫూర్తి అని మక్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబదాస్‌రావు అన్నారు. మక్తల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ రమేశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్/రూరల్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి కన్యాకుమారి అన్నారు. ఆదివారం ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పేట మండల కేంద్రంలోని వివిధ కార్యాలయా లు, మండల పరిధిలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, ఏప్రిల్ 14 : మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఏప్రిల్ 14 : అంబేద్కర్ జయంతిని ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తాసీల్దార్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి జై భీమ్ సభ్యులు, అఖిలపక్ష నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తీలేరులో నారాయణ పేట డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, ఆయా గ్రామాల మాజీసర్పంచులు, ఎంపీటీసీలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఏప్రిల్ 14: అంబేద్కర్ జయంతిని ఆదివారం మండలంలో దళిత సంఘాలు, అఖిలపక్ష నాయకులు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అఖిలపక్ష, దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

నర్వ మండలంలో..

నర్వ, ఏప్రిల్ 14: మండలంలోని యువజన సంఘాలు, ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జయరాములు శెట్టి, విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నర్వలో వైస్ ఎంపీపీ వీణావతి, తాజా మాజీ సర్పంచ్ సంధ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జలంధర్‌రెడ్డి, దళిత సంఘం, బీఆర్ఎస్ నాయకుడు అయ్యప్ప పాల్గొన్నారు.

సమాజంలో సమానత్వం రావాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 14: సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగాల్సిన అవసరం ఉన్నదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాల్సిన అవసరముందన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. అంబేద్కర్ కేవలం ఒక జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషి అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, కౌన్సిలర్ రవికిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌పవర్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, ఏప్రిల్ 14 : సమసమాజ నిర్మాణమే బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేసిన సేవలు అమోఘమని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులు నేడు హక్కులు కలిగి ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, చేరికల కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ ఫయాజ్, ఐఎన్టీయూసీ రాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, నాగరాజు, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

జడ్చర్లటౌన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్లటౌన్/రాజాపూర్, ఏప్రిల్ 14: అంబేద్కర్ ఆశయసాధన కోసం సమిష్టిగా పాటుపడుదామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జడ్చర్లలోని సిగ్నల్‌గడ్డ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. దళితవాడల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ సంఘం, దళితబహుజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు మండల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో నూతన అంబేద్కర్ భవనం నిర్మాణానికి నిధులు ఇవ్వాలని దళితనాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీ ల, మాజీ ఎంపీపీ నర్సింహులు, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు కృష్ణయ్య, కృష్ణయ్యయాదవ్, శ్రీశైలంయాదవ్, యాదయ్య, గోవర్ధన్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు ఉన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు కృషి చేయాలి

భూత్పూర్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్/మూసాపేట, ఏప్రిల్ 14 : బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు యువత కృషి చేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా భూత్పూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అడ్డాకుల బస్టాండ్ అవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, సత్యనారాయణ, రాములు, అశోక్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు. మూసాపేట మండలం తిమ్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త శంకర్‌గౌడ్ మృతి చెందాడు. ఆదివారం విషయం తెలిసిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి పార్థివదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

మాగనూర్‌లో టెన్షన్.. టెన్షన్

- అంబేద్కర్, శివాజీ యూత్ సభ్యుల పరస్పర దాడులతో ఉద్రిక్తత
- స్వల్పగాయాలపాలైన కానిస్టేబుల్

మాగనూర్, ఏప్రిల్ 14 : బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా మాగనూర్ మండలకేంద్రంలో ఆదివారం సాయంత్రం అంబేద్కర్ యువజన సంఘం, శివాజీ యూత్ సభ్యుల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకున్నది. మాగనూరు మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై నీలిరంగు జెండాలు కట్టే క్రమంలో శివాజీ జయంత్యుత్సవాల సమయంలో కట్టిన కాషాయపు జెండాలను తొలగించారని శివాజీ యూత్ సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో గొడవకు దిగారు. ఈ క్రమంలో ఇరువర్గాలకు చెందిన యువకులు పరస్పరదాడులకు పూనుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకున్నది. అక్కడికి చేరుకున్న పోలీసులపై కొందరు యువకులు తిరగబడడంతో కానిస్టేబుల్ మహేశ్ స్వల్పంగా గాయపడ్డారు. ఇరువర్గాల సభ్యులు జాతీయ రహదారిపై గంటపాటు బైఠాయించారు. సీఐ చంద్రశేఖర్ గొడవ వద్దకు చేరుకొని.. ముందస్తు చర్యల్లో భాగంగా కృష్ణ ఎస్సై నవీద్, మాగనూర్ ఎస్సై అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో పికెట్ నిర్వహించారు. ఈ ఘటన పై అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఫిర్యాదుమేరకు శివాజీ యూత్ సభ్యుల్లోని పది మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే రోడ్డుపై బైఠాయించిన ఇరువర్గాలపై సుమోటాగా స్వీకరించినట్లు పేర్కొన్నారు.

ఆందోళన చేస్తున్న యువజన సంఘాల సభ్యులు

నేడు పేటకు సీఎం రేవంత్‌రెడ్డి

నారాయణపేట, ఏప్రిల్ 14: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నారాయణపేటకు సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని మినీ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే పర్నికారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శివకుమార్‌రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా ఎస్పీ యోగేశ్ గౌతమ్ హెలీప్యాడ్, బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో భద్రతాపరమైన సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రాంలాల్, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో సభా ఏర్పాట్లపై సూచనలిస్తున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

జడ్చర్లటౌన్, ఏప్రిల్14: పార్లమెంట్ ఎన్నికల కోసం కార్యకర్తలంతా సన్నద్ధంకావాలని జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య పిలుపునిచ్చారు. జడ్చర్ల మండలం ఏక్వాయ్‌పల్లిలో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు జంగయ్య, నాయకులు శంకర్‌నాయక్, కృష్ణయ్య, పర్శ్యనాయక్, తిరుపతిరెడ్డి, రాజు, శివకుమార్, వీరస్వామి పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

నారాయణపేట, ఏప్రిల్ 14: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి మల్లికార్జున్ అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన అధికారులు, సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్‌లు, డ్రైవర్ ఆపరేటర్లు, ఫైర్‌మెన్‌లు, హోంగార్డులున్నారు.

జడ్చర్లలో..

జడ్చర్లటౌన్, ఏప్రిల్14: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జడ్చర్లలోని అగ్నిమాపక కేంద్రంలో ఇన్‌చార్జి అధికారి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అగ్నిమాపక జెండా ఎగురవేశారు. అలాగే 1944లో ముంబై డాక్ యార్డ్ అగ్ని ప్రమాదంలో వీరమరణం పొందిన 66 మంది అగ్నిమాపక సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఆ తర్వాత ఎగ్జిబిషన్ స్టాల్ ఏర్పాటు చేసి వివిధ రకాల పరికరాలు, వాటి ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాప్రియకు సన్మానం

ఆశాప్రియను సన్మానిస్తున్న నాయకులు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 14: బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నియమితులైన కుమారి తిరుపతిఆశాప్రియ ముదిరాజ్‌ను పార్టీ మక్తల్ నాయకులు ఆదివారం ఆమె నివాసంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజుల ఆశరెడ్డి మాట్లాడుతూ 2001లో కేసీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి ఆశాప్రియ తల్లిదండ్రులు కీర్తిశేషులు టి.లింగన్న, లలిత ముదిరాజ్ మక్తల్ ప్రాంతంలో పార్టీని ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తులుగా, ఉద్యమకారులుగా వారి కుటుంబానికి ఎంతో గౌరవం ఉందన్నారు. నాటినుంచి నేటి వరకు లలితా ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ వనపర్తి, గద్వాల జిల్లాల స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సమన్వయకర్తగా పదవీ బాధ్యతలు చేపట్టారని అన్నారు. ఆశప్రియ మరిన్ని పదవులు చేపట్టి జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతాపరెడ్డి, నర్సింహ ఉన్నారు.

ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

రాజగోపాల్

పాలమూరు, ఏప్రిల్ 14: మహబూబ్‌నగర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యాలయంలో సిల్వర్‌జూబ్లీ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని 21 జిల్లాల స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీస్, జాయింట్ సెక్రటరీలు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా చీఫ్ ఆర్గనైజింగ్ కమిషనర్ రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమిషనర్ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో జైలుకు వెళ్లిన సందర్భంగా వేడుకలకు అంతరాయం కలిగిందన్నారు. కమిటీ లేనందున సరిగ్గా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నామన్నారు. అనంతరం వచ్చిన తెలంగాణ జిల్లాల సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలను మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ వెంకటలక్ష్మి, జిల్లా సెక్రటరీ స్వరూపారాణి, కోశాధికారి ధనుంజయ్ రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- పలు అనుమానాలు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు

జడ్చర్లటౌన్, ఏప్రిల్14 : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి స్టేజీ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు రాజాపూర్ మండలం చెన్నవెల్లికి చెందిన మేకల మల్లయ్య, గోపాల్ బైక్‌పై జడ్చర్ల నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా గొల్లపల్లి సేజీ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న గోపాల్ అక్కడికక్కడే మృతిచెందగా, మల్లయ్య తీవ్రం గా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు క్షతగాత్రుడిని మహబూబ్‌నగర్ సర్కారు దవాఖానకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ప్ర మాద స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్ర మాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జడ్చర్ల మండలం పోలేపల్లి శివారులోని ఓ భూవివాదంపై మల్లయ్య, గో పాల్‌పై జడ్చర్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలో ఆదివారం మల్లయ్య, గోపాల్ జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు తీసుకొన్న అనంతరం తిరిగి బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నదని తెలుస్తోంది. రోడ్డు ప్రమాదానికి ప్రత్యర్థుల పాత్ర ఉన్నట్లు మృతుడి కుటుంబసభ్యులు ఆ రోపిస్తున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు పుస్తెలతాళ్ల చోరీ

- ఇంటి ఎదుట నిలిపిన బైక్ అపహరణ
- వరుస దొంగతనాలతో చిట్టిబోయిన్‌పల్లి గ్రామస్తుల ఆందోళన

జడ్చర్లటౌన్, ఏప్రిల్14: వేసవి తాపానికి తట్టుకోలేక ఇండ్ల ముందు నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి పుస్తెలతాళ్లు చోరీ జరిగిన ఘటన జడ్చర్ల మండలం చిట్టిబోయిన్‌పల్లిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం మేరకు చిట్టిబోయిన్‌పల్లిలో తిరుపతమ్మ, ఆమె భర్త శనివారం రాత్రి ఇంటి ఎదుట నిద్రిస్తుండ గా అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు కత్తిరిం చి